
నమస్తే తెలంగాణ
Telangana Today

# నిపుణ



# బౌద్ధమత ఆరాధకుడు.. దక్షిణాది అశోకుడు




### ఇక్ష్వాకులు

- శాతవాహనుల సామ్రాజ్యం విచ్ఛిన్నమైన తర్వాత అనేక చిన్న రాజ్యాలు ఏర్పడ్డాయి. శాతవాహనులకు సామంతులైన ఇక్ష్వాకులు విజయపురి రాజధానిగా 100 సంవత్సరాలు పరిపాలించారు. ఇక్ష్వాకు అంటే చెరకు అని అర్థం. వీరు రాముని వంశానికి చెందినవారమని ప్రకటించుకున్నారు. ఇక్ష్వాకుల జన్మ స్థలంపై చరిత్రకారులు భిన్నాభిప్రాయాలు వ్యక్తపరిచారు.
- ఇక్ష్వాకుల రాజ్య స్థాపకుడు వాసిష్ఠీపుత్ర శ్రీశాంతమూలుడు. వీరపురుష దత్తుడు గొప్పవాడు. చివరివాడు రుద్ర పురుష దత్తుడు. వీరి రాజ్య చిహ్నం సింహం. రాజభాష ప్రాకృతం ఉండేది. వైష్ణవం, బౌద్ధమతాలను ఆరాధించారు. వీరి కాలంలో బౌద్ధమతం ఉన్నత స్థాయికి చేరింది. జగ్గయ్యపేటలోని మంధాత శిల్పం అతి ముఖ్యమైనది.
- నాగార్జున కొండ శాసనం, అమరావతి శాసనాలు వేయించారు.

### రాజకీయ చరిత్ర

- ఇక్ష్వాకులు శ్రీపర్వతీయులుగా, ఆంధ్రభృత్యులుగా, అయోధ్యనేలిన సూర్యవంశీయులుగా, శ్రీరాముని వంశస్థులుగా ప్రసిద్ధి.

**వాసిష్ఠీపుత్ర శ్రీశాంతమూలుడు (క్రీ.శ. 225-245)**

- ఇక్ష్వాక వంశ మూల పురుషుడు, రాజ్య స్థాపకుడు. శాతవాహన చివరి పాలకుడు 3వ పులోమావిని ఓడించి రాజ్యం స్థాపించాడు. కార్తికేయుడిని ఆరాధించాడు.
- అశ్వమేధ, అగ్నిష్టోమ, అగ్నిహోత్ర, వాజపేయ క్రతువులు నిర్వహించాడు.
- రెంటాల, దాచేపల్లి, కేశానుపల్లి శాసనాలు వేయించాడు.
- శతసహస్ర హాలక, మహాదానాధిపతి, దక్షిణపథ సామ్రాట్ బిరుదులున్నాయి. ఇతను వ్యవసాయాభివృద్ధికి బంగారు నాణేలు, గోవులు, నాగళ్లను దానం చేశాడు. ఇతడి కుమార్తె అడవి శాంతిశ్రీ నాగార్జున కొండలోని బౌద్ధ ఆరామ విరామాన్ని నిర్మించారు.

**వీర పురుష దత్తుడు (క్రీ.శ. 245-265)**

- ఇతడి కాలాన్ని బౌద్ధమత స్వర్ణయుగంగా పేర్కొంటారు. దక్షిణాది అశోకుడు అనే బిరుదు కలవాడు.
- అల్లూరి శాసనం, నాగార్జున కొండ శాసనం, అమరావతి శాసనం, ఉప్పుగుండూరు శాసనం, జగ్గయ్యపేట శాసనాలు వేయించాడు.
- శైవ మతాన్ని ద్వేషిస్తున్నట్లు, శివలింగాన్ని కాలితో తొక్కుతున్నట్లు శిల్పాలు నాగార్జున కొండలో ఉన్నాయి. బౌద్ధమతాన్ని ఆరాధించాడు.
- ఇక్ష్వాక రాజుల్లో బౌద్ధమతం స్వీకరించిన ఏకైక రాజు వీరపురుష దత్తుడు. మేనత్త కుమార్తెలను వివాహమాడే సంప్రదాయం ఇతని కాలంలోనే ప్రారంభమైంది. శ్రీపర్వత విశ్వవిద్యాలయం స్థాపించబడింది. (భారతదేశంలో మొదటి బౌద్ధ విశ్వవిద్యాలయం). ఇతని అధికారి ఎలిసిరి పేరు మీద ఏలేశ్వరం ఆలయం నిర్మించాడు.
- ఉపాసిక బోధిసిరి అమరావతిలో రాజబాండాగారికుడైన బోధిశర్మ మేనకోడలు. ఈమె బౌద్ధ మత వ్యాప్తికి కృషి చేసింది.
- ప్రముఖ మాధ్యమిక వాద బౌద్ధ పండితుడు, స్వతంత్రవాద స్థాపకుడు అయిన భావ వివేకుడు విజయపురిలో నివసించినట్లు హుయాన్‌త్సాంగ్ రచనల ద్వారా తెలుస్తుంది.
- చులదమ్మగిరి కొండపై బౌద్ధ విహారం, చైత్యం నిర్మించింది. పుష్పగిరి శిలామండపం నిర్మించింది. ఆనందుడు శ్రీపర్వత విహారానికి మరమ్మతులు చేశాడు.

**వాసిష్ఠీపుత్ర ఎహువల శాంతమూలుడు (క్రీ.శ.265-290)**

- బౌద్ధ చైత్యాలకు మండపాలు నిర్మించాడు. ఇతని సోదరి కొడబలిసిరి నాగార్జునకొండలో బౌద్ధ విహారం నిర్మించింది.
- దక్షిణ భారతదేశంలో హిందూ దేవాలయాలు నిర్మించిన మొదటి రాజు.
- పుష్పభద్ర, నారాయణ స్వామి, కార్తికేయుని, నవగ్రహ, నందికేశ్వర, హారితి ఆలయాలు నిర్మించాడు.
- ఇతని సేనాపతి ఎలిసిరి నాగార్జున కొండ వద్ద కుమారస్వామి ఆలయం నిర్మించాడు. అభిర రాజు శకసేనుని సేనాని శివసేనుడు నాగార్జున కొండ వద్ద అష్టభుజ నారాయణ స్వామి ఆలయం కట్టించాడు.
- నాగార్జున కొండ శాసనం (సంస్కృత శాసనం), గుమ్మడి దుర్రు (ప్రాకృత శాసనం/స్తూప శాసనం) శాసనాలు వేయించాడు.

**రుద్ర పురుష దత్తుడు (క్రీ.శ. 290-300)**

- రుద్ర పురుష దత్తుడు పల్లవ రాజు సింహవర్మచే వధించబడినట్లు మంచికల్లు శాసనం తెలుపుతుంది. ఇక్ష్వాకుల అంతం గురించి మైదవోలు శాసనం తెలియజేస్తుంది. పాలనా సౌలభ్యం కోసం సామ్రాజ్యాన్ని రాష్ట్రాలుగా ఆహారాలుగా, పదాలుగా విభజించారు.
- రాష్ట్ర పాలకులుగా మహా తలవరులు, మహా సేనాపతులు, మహా దండ నాయకులను నియమించారు. ప్రధాన న్యాయమూర్తిని 'మహాతలవరి' అన్నారు.

**ఆర్థిక వ్యవస్థ**

- రోమన్ల బంగారు నాణేలు నాగార్జున కొండ, జగ్గయ్యపేటలో కనుగొన్నారు. ఈ కాలంలో వర్తక శ్రేణులు పూసిన శ్రేణి (మిఠాయి వ్యాపారుల సంఘం)గా ప్రసిద్ధి. పర్ణిక శ్రేణిని తమలపాకుల వ్యాపార సంఘం అనేవారు. వృత్తి పన్నులు విధించినట్లు 'విషవట్టి శాసనం' తెలుపుతుంది.

**సామాజిక వ్యవస్థ**

- ఇక్ష్వాకులు తమ తల్లి పేరు తమ పేర్లతో కలిపి ఉపయోగించారు. మేనత్త కుమార్తెలను వివాహం చేసుకునే ఆచారం ఉంది.

**సాంస్కృతిక వ్యవస్థ**

- భారతదేశంలో సంస్కృతాన్ని పునరుద్ధరించిన మొదటివారు ఇక్ష్వాకులు. శాసనాల్లో మొదటిసారిగా శాసనం వేయబడ్డ సంవత్సరం, మాసం, తేదీలను ప్రస్తావించే సంప్రదాయం ఇక్ష్వాకుల కాలం నుంచి మొదలైంది.

**మత పరిస్థితులు**

- రాజులు బ్రాహ్మణ మతం, రాణులు బౌద్ధమతాన్ని ఆధరించారు.

**విష్ణుకుండినులు**

- వీరి రాజ్య స్థాపకుడు ఇంద్రవర్మ. (మహారాజేంద్రవర్మ). వీరిలో 2వ మాధవవర్మ గొప్పవాడు. చివరివాడు మంచన భట్టారకుడు.
- వి.వి. కృష్ణశాస్త్రి ప్రకారం కీసర రాజధానిగా, పి.వి. పరబ్రహ్మశాస్త్రి ప్రకారం ఇంద్రపాల నగరాన్ని రాజధానిగా చేసుకొని పరిపాలించారు. వీరి రాజ చిహ్నం పంజా ఎత్తిన సింహం. రాజ భాషగా సంస్కృతం ఉండేది. వైష్ణవ మతాన్ని ఆరాధించేవారు. ఉండవల్లి గుహలు వీరి శిల్పకళా నైపుణ్యాన్ని తెలుపుతాయి.
- 'ఘటికలు' అనే హిందూ విద్యా సంస్థలు ప్రారంభించిన తొలి రాజవంశం వీరిదే. నరబలిని ప్రోత్సహించారు. కీసర గుట్టలోని రామలింగేశ్వరాలయాన్ని నిర్మించారు.

జీబీకే పబ్లికేషన్స్ సౌజన్యంతో...

---

**నిపుణ** విద్య, ఉద్యోగ సమాచారం

### పవర్‌గ్రిడ్‌లో..

**పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో తాత్కాలిక ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 40
- పోస్టులు: ఫీల్డ్ ఇంజినీర్, ఫీల్డ్ సూపర్‌వైజర్
- విభాగాలు: ఎలక్ట్రికల్, సివిల్,
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 28
- వెబ్‌సైట్: www.powergrid.in

### ఎంవోఐఎల్‌లో...

**ప్రభుత్వ సంస్థ ఎంవోఐఎల్ లిమిటెడ్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 44
- పోస్టులు: గ్రాడ్యుయేట్ ట్రెయినీ, మేనేజ్‌మెంట్ ట్రెయినీ, మేనేజర్
- విభాగాలు: మైన్స్, మెకానికల్, ఎలక్ట్రికల్, ప్రాసెస్, మెటీరియల్స్ తదితరాలు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 21
- వెబ్‌సైట్: www.moil.nic.in

### అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులు

**ధార్వాడ్‌లోని నేషనల్ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్సిటీలో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- ఎంపిక: వాక్ ఇన్ ఇంటర్వ్యూ ద్వారా
- ఇంటర్వ్యూ తేదీ: మార్చి 11
- వెబ్‌సైట్: https://nfsu.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్, డీఎస్సీ.. జాగ్రఫీ, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

---

# 2023 సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ వర్డ్ ఆఫ్ ది ఇయర్?

**కరెంట్ అఫైర్స్**

1. **కింది వాక్యాలను పరిశీలించి సరైన వాటిని గుర్తించండి.**
   ఎ. 2023లో 34 దేశాల్లో 1000 కంటే తక్కువ మలేరియా కేసులు నమోదయ్యాయి
   బి. 2023లో అజర్‌బైజాన్, బెలిజ్, తజకిస్థాన్ దేశాలకు ప్రపంచ ఆరోగ్య సంస్థ మలేరియా నిర్మూలనా దేశాలుగా గుర్తింపునిచ్చింది
   సి. ఆసియా ఖండంలో శ్రీలంక, చైనా మలేరియా నిర్మూలనా దేశాలు
   డి. 2022లో భారతదేశంలో 2021తో పోలిస్తే మలేరియా కేసుల మరణాలు పెరిగాయి
   1) ఎ, బి 2) సి, డి
   3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి
2. **2023 ఫోర్బ్స్ మ్యాగజైన్ విడుదల చేసిన 'ప్రపంచంలో అత్యంత శక్తిమంతమైన మహిళల జాబితా'లో భారతదేశం నుంచి నలుగురు మహిళలు చోటు దక్కించుకున్నారు, వారి ర్యాంకులను జతపరచండి.**

   | | |
   |---|---|
   | 1. నిర్మలా సీతారామన్ | ఎ. 70వ |
   | 2. సోమా మండల్ | బి. 36వ |
   | 3. కిరణ్ మజుందార్ షా | సి. 76వ |
   | 4. రోష్నీ నాడార్ మల్హోత్రా | డి. 60వ |
   | | ఇ. 32వ |

   1) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
   2) 1-ఇ, 2-ఎ, 3-సి, 4-డి
   3) 1-ఇ, 2-సి, 3-డి, 4-ఎ
   4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
3. **2021-22 సంవత్సరంలో కజిరంగా జాతీయ పార్కు, పులుల సంరక్షణ కేంద్రం నిర్వహించిన 4వ నీటి పక్షుల సర్వే ప్రకారం గుర్తించిన పక్షుల సంఖ్య?**
   1) 94,931 2) 91,943
   3) 93,949 4) 93,941
4. **2023 డిసెంబర్‌లో 'గుజరాత్ గార్బా నృత్యం' యునెస్కో 'అసంగత సాంస్కృతిక వారసత్వ జాబితా'లో చేర్చింది, దీని గురించి సరైన వాక్యం?**
   ఎ. భారతదేశం నుంచి ఇది 15వది
   బి. దీన్ని 2023, డిసెంబర్ 5 నుంచి 9 తేదీల మధ్య బోట్స్‌వానాలోని కసానేలో జరిగిన 18వ సమావేశంలో ప్రకటించింది
   సి. బంగ్లాదేశ్ రిక్షాలు, రిక్షా పెయింటింగ్‌లను కూడా చేర్చింది
   డి. భారత్ నుంచి 2021లో కుంభమేళా కూడా చేరింది
   1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
   3) ఎ, డి 4) ఎ, బి, డి
5. **2023 భారత గణతంత్ర దినోత్సవ ముఖ్య అతిథి ఎవరు?**
   1) ఇమ్మాన్యుయేల్ మేక్రాన్
   2) సిరిల్ రామఫోసా
   3) జైర్ బోల్సనారో
   4) అబ్దుల్ ఫతా ఎల్-సీసీ
6. **కింది వాక్యాలను గమనించి సరికాని వాక్యాన్ని ఎంచుకోండి.**
   1) 2023 సంవత్సరానికి టైమ్స్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ 'టైలర్ స్విఫ్ట్'
   2) 2023 సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ వర్డ్ ఆఫ్ ది ఇయర్ 'రిజ్'
   3) 2023 సంవత్సరానికి డిక్షనరీ డాట్‌కామ్ వర్డ్ ఆఫ్ ది ఇయర్ 'సర్వైవల్ మోడ్'
   4) 2022 సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ వర్డ్ ఆఫ్ ది ఇయర్ 'గాబ్లిన్ మోడ్'
7. **ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకటించిన ప్రపంచ శక్తిమంతమైన మహిళల జాబితాలో భారతదేశం నుంచి చోటు దక్కించుకున్నవారు?**
   1) నిర్మలా సీతారామన్, రోష్నీ నాడార్ మల్హోత్రా, సోమా మండల్, కిరణ్ మజుందార్‌షా
   2) నిర్మలా సీతారామన్, రోష్నీ నాడార్ మల్హోత్రా, ఇంద్రానూయి, సోమామండల్
   3) నిర్మలా సీతారామన్, ఇంద్రానూయి, సోమా మండల్, కిరణ్ మజుందార్ షా
   4) నిర్మలా సీతారామన్, రోష్నీ నాడార్, ఇంద్రానూయి, కిరణ్ మజుందార్‌షా
8. **నీటిలో ఆర్సెనిక్ ఇతర మెటల్ అయాన్లు తొలగించడానికి అమృత్ పేరుతో భారతీయ సాంకేతికతను అభివృద్ధి చేసినది?**
   1) ఐఐటీ ఖరగ్‌పూర్ 2) ఐఐటీ రూర్కీ
   3) ఐఐటీ మద్రాసు 4) ఐఐటీ ఢిల్లీ

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 1 | 2. 2 | 3. 4 | 4. 2 |
| 5. 4 | 6. 4 | 7. 1 | 8. 3 |

తాన్న రవి
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీసర్కిల్
వికారాబాద్
91107 62187



---

# INTER 2nd YEAR COMMERCE MODEL PAPER

*Max Marks: 100*

### SECTION-A

**I. Answer any Two of the following questions. 2x10=20**

1. What is Stock Exchange? Explain its functions?
2. Define Entrepreneur? Explain the Characteristics?
3. What are the principles of management?

### SECTION-B

**II. Answer any Four of the following questions. 4X5=20**

4. Differentiate between primary market and secondary market.
5. Explain the Various types of stock Exchange speculators.
6. Explain the features of internet Banking.
7. Explain the functions of insurance.
8. Explain the special provisions and enacted by the Telangana state for the MSMEs.
9. Explain the principles of Directing!

### SECTION-C

**III. Answer any Five of the following questions. 5×2=10**

10. Money market
11. commercial Bill
12. ATM
13. Endowment Policy
14. Term loans
15. Hawkers and pedlars.
16. Letter of credit
17. POSDCORB

### SECTION-D

**IV. Answer the following question 1X20=20**

18. Ravi and Kiran are partners sharing profits and losses in the ratio of 3:2 respectively- The balance sheet and as on 31-3-2020 was as follows.

- **On 1st April 2020 they decided**

| Liabilities | Amount | Assets | Amount |
|---|---|---|---|
| Sundry creditors | 25,000 | Cash | 5000 |
| Bills payable | 10,000 | Debtor's | 25000 |
| Outstanding expenses | 5000. | Stock | 15000 |
| Capitals: | | Furniture | 10,000 |
| Ravi | 30,000 | Buildings | 35000 |
| Kiran | 20,000 | | |
| | **90,000** | | **90,000** |

**to admit Mr. Bharath for 1/5th share in profits. The terms of admission are:**

a) He has to bring ₹20,000 towards capital and ₹10,000 towards good will in cash.
b) Furniture is to be depreciated by ₹1000
e) Create a provision of ₹1500 for Bad debts.
d) Appreciate the Value of Buildings by ₹5,000 Give necessary ledger accounts and opening Balance sheet of new firm.

### SECTION-E

**V. Answer any one of the following question 1X10=10**

19. On1st January 2020 "srinu of srinivasa nagar consigned goods Value Rs. 30,000 to" Arun" of Alwal .Srinu paid cartage and other expenses Rs.2000. On 31st March 2020 Arun sent account sales with the following information.

a) 50% of the goods sold for ₹ 25,000.
b) Arun incurred expenses ₹1,750.
c) Arun entitled to receive commission@6% on Sales.

- Bank draft was enclosed for the balance due. prepare necessary ledger account in the book of srinu.

20. **From the following Receipts and payments account and other details of "Laharika charitable "trust Prepare. Income and Expenditure. account for the year ended 31-3-2020. Additional information:**

| Receipts | Amount | Payments | Amount |
|---|---|---|---|
| To Opening Balance | 20,450 | By salaries (including ₹400 for 2018-19) | 6000 |
| To Subscriptions (Including 750 for 2018-2019) | 21,250 | By Telephone charges | 800 |
| | | By printing | 600 |
| | | By travelling | 650 |
| To Life membership fee | 1300 | By Rent | 5400 |
| To interest on investment | 1000 | By books | 3000 |
| To Donations | 10,000 | By charities | 5000 |
| | | By Balance c/d | 32550 |
| | 54000 | | 54000 |

a) Subscriptions received in advance ₹1500
b) Outstanding rent ₹450
c) The Value of investments ₹40,000 and rate of interest is 3%
d) Donations are received for prizes: to be awarded by the trust.



### SECTION-F

**VI. Answer any Two of the following questions 2x5=10**

21. What are the causes of depreciation?
22. Explain the differences between Receipts and Payment A/c and income and Expenditure Alc.
23. Raghu & co. purchased Furniture on 1st April 2016 for ₹40,000. Depreciation is provided at the rate of 10%. Under straight line method on 31st March 2020 the scrap of the furniture was sold for ₹18,000 Prepare furniture a/c.
24. **From the following information prepare the receipts and payments accounts of Hyderabad cricket club, for the year ending 31-03-2020.**

| | |
|---|---|
| Bank Balance | 6000 |
| Cash Balance | 4000 |
| Subscriptions | 20,000 |
| Entrance fees | 5000 |
| Salaries | 8,650 |
| Rent Paid | 4500 |
| Furniture Purchased | 9200 |
| Cricket bats & balls | 5300 |
| Sale of old bats | 1200 |
| Life membership fee | 7500 |
| Electricity charges. | 2800 |
| Postage | 1750 |
| wages | 2000 |
| Printing & Stationery | 2800 |
| Tournament fund | 7500 |
| Tournament expenditure | 8500 |

### SECTION-G

**VII. Answer any Five of the following questions. 5x2=10**

25. Depreciation
26. Delcredery commission
27. Revenue Expenditure
28. Specific donations.
29. Partnership deed
30. Good will
31. spread sheet
32. 'X 'and 'Y 'are Partners sharing profits and Losses in the ratio of 3:2. They decided to admit Mr.Z for 1/5 th share in profit. Calculate new profit sharing Ratio of X, Y and Z.

CH.Sadanandam
senior faculty
Godavarikhani



---

### డైలీ కరెంట్ అఫైర్స్ ప్రశ్నలు

1. సిల్వర్ ఫిలిగ్రీకి జీఐ ట్యాగ్ లభించింది. అయితే దీనికి సంబంధించి కింది ఇచ్చిన వాటిలో సరైనవి ఏవి? 4
   ఎ) ఈ కళ ఒడిశాలోని కటక్ ప్రాంతానికి చెందినది
   బి) ఇది 13వ శతాబ్దానికి చెందినది
   సి) తారకాసి అనే పదం నుంచి ఇది ఉద్భవించింది
   డి) దుర్గాపూజ సమయంలో స్థానిక చేతివృత్తుల కళాకారులు ఫిలిగ్రీ నమూనాలను కలిగి ఉన్న మేధాస్ (శకటాలను) తయారుచేస్తారు
   1) ఎ, బి,
   2) ఎ, బి, సి మాత్రమే
   3) ఎ, సి, డి
   4) ఎ, బి, సి, డి
2. మెరైన్ రోబోకు సంబంధించి కింది వాటిలో సరైన అంశాలు? 4
   ఎ. దీన్ని ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కాడ్ పరిశోధకులు రూపొందించారు
   బి. సముద్ర నీటి లోపల పరిశోధన, అధ్యయనం కోసం
   సి. సముద్ర జలాల్లో నిఘా
   డి. పైవన్నీ
3. డ్రోన్ దీదీ యోజనకు సంబంధించి కింది వాటిలో సరైన అంశాలు ఏవి? 4
   ఎ. వ్యవసాయ రంగంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే ఉద్దేశ్యంతో ప్రారంభించిన పథకం
   బి. 2023 నవంబర్‌లో ప్రధాని మోదీ దీన్ని ప్రారంభించారు
   సి. గ్రామీణ ప్రాంత మహిళలకు డ్రోన్లను అందిచడం ద్వారా వారికి సాధికారత కల్పించడం
   డి. దేశవ్యాప్తంగా 15,000 మహిళా స్వయం సహాయక బృందాలకు (SHG) కేంద్ర డ్రోన్లను ఇస్తుంది
   ఈ. ఈ పథకాన్ని Women Self Help Group Drone Scheme అని కూడా పిలుస్తున్నారు.
   1) ఎ, బి, సి
   2) ఎ, బి, సి, డి
   3) ఎ, సి, ఈ
   4) ఎ, బి, సి, డి, ఈ